## క్లుప్తంగా

### ఘనంగా కానుకమాత చర్చి వార్షికోత్సవం



దివ్యబలిపూజ నిర్వహిస్తున్న విచారణ గురువులు

మఠంపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల కానుకమాత చర్చి 24వ వార్షికోత్సవాన్ని గురువారం క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో విచారణ గురువులు దివ్యబలిపూజ నిర్వహించారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో విచారణ గురువులు మార్టిన్ జ్ఞానప్రకాష్, కర్నాకర్, సెబాస్టియన్, అరుణ్‌కుమార్, క్రైస్తవులు పాల్గొన్నారు.

### గడ్డిపల్లి స్కూల్ సందర్శన



ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించి వసతుల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని స్కూళ్లకి తన వంతు సహాయం అందిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, శివారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు గుంజ సందీప్, మన్నెం వేణు, విద్యార్థులు తదితరులున్నారు.

### సాయి మందిరానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి మందిరంలో భోజనశాల నిర్మాణానికి హైదరాబాద్‌కు చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు దేవులపల్లి సీతారామయ్య, విజయలక్ష్మి దంపతులు గురువారం రూ.25 వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం, బుస్సా మహేష్, అర్చకుడు రాజశేఖరశర్మ, తదితరులున్నారు.

### విద్యార్థి అదృశ్యం



తోట శ్రీమంత్

హుజూర్‌నగర్ : విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన హుజూర్‌నగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన తోట శివరామకృష్ణ రెండో కుమారుడు 18 ఏళ్ల తోట శ్రీమంత్ స్థానిక అలాప్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. జనవరి 29వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో నేను ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నాను, నన్ను ఎవరూ వెతకవద్దు అని చీటి రాసి పెట్టి ఎటో వెళ్లిపోయాడు. దీంతో తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### నర్సరీ పరిశీలన

నడిగూడెం : నాటిన ప్రతి మొక్కను రక్షించాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. గురువారం మండల పరిధిలోని చాకిరాల వద్ద జాతీయ ఉపాధి హామీ పథకం నర్సరీ ఏర్పాట్లను, గతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం సంబంధిత సిబ్బందితో మాట్లాడారు. చెట్లకు ప్రతిరోజు నీరు పోయాలన్నారు. ఆమెవెంట ఏపీఓ నగేష్, పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి, ఈసీ ఉమ్లానాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ రెడ్డి సులోచన తదితరులు ఉన్నారు.

### 'ఆర్టీసీ' కళాజాతా

మఠంపల్లి : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ కళాజాతా బృందం ఇన్‌చార్జ్ సంపత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆర్టీసీ కళాజాతా నిర్వహించారు. ఎంపీటీసీ సైదమ్మ, ఉపసర్పంచ్ కిరణ్, గ్రంథాలయ చైర్మన్ రామారావు, ఆర్టీసీ అధికారులు మంగ్తానాయక్, వెంకన్న, కళాకారులు జయప్రద, శ్రీనివాస్, రామచంద్రయ్య, సుధాకర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, భరత్‌నాయక్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

కోదాడ : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని 31వ వార్డులో ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి నిధులు ఐదు లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాలూరి సత్యనారాయణ, తిపిరిశెట్టి రాజు, గుండపనేని నాగేశ్వరరావు, కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, తోట శ్రీను, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సీసీరోడ్డు పనులు ప్రారంభం

పాలకవీడు : మండలంలోని రాఘవపురం గ్రామంలో ఎంఎన్‌ఆర్‌జీఎస్ కింద మంజూరైన రూ.20 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్డు పనులను సర్పంచ్ చింతా వెంకటమ్మతో కలిసి ఎంపీపీ భూక్యా గోపాల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట వార్డు సభ్యులు పాలె సుధాకర్, సైదయ్య, మేరమ్మ, అప్పిరెడ్డి, గోపాల్, నర్సింహారావు పాల్గొన్నారు.

# ఆక్రమించి.. అద్దెకిచ్చి

- కోదాడలో వ్యాపారంగా మారిన రోడ్డు ఆక్రమణలు
- రాత్రికి రాత్రే వెలుస్తున్న దుకాణాలు
- చోద్యం చూస్తున్న అధికారులు



పై ఫొటోను ఒక్కసారి గమనించండి. కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిలో బాలుర పాఠశాల వద్ద రోడ్డు పక్కన స్థలాన్ని ఆక్రమించి దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. బతకడానికి ఏర్పాటు చేసుకున్నాలే అనుకుంటే పొరపాటే. కబ్జాదారుడు సదరు దుకాణానికి రెండు షట్టర్లు ఏర్పాటు చేసి వాటిని అద్దెకు ఇవ్వబడును అని కూడా బోర్డు పెట్టాడు. ఇలా పట్టణంలో పలువురు స్థలాలను ఆక్రమించి వాటిని అద్దెలకు ఇవ్వడం పరిపాటిగా మారింది.



కోదాడ కోర్టు వద్ద ఏర్పాటు చేసిన డబ్బా కొట్టు

కోదాడ : పట్టణంలో రోడ్ల ఆక్రమణలు జోరుగా సాగుతున్నాయి. రాత్రికి రాత్రే ప్రధాన రోడ్ల వెంట డబ్బా కొట్లు ఏర్పాటు చేస్తున్నారు. అయినా మున్సిపాలిటీ, ఆర్‌అండ్‌బీ అధికారులు, పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే పట్టణంలో రహదారులు ఇరుకుగా ఉంటాయి. ఇక ఈ ఆక్రమణలతో మరింత ఇరుకుగా మారి ప్రయాణికులకు ఇబ్బందులు తప్పట్లేవని స్థానిక ప్రజలు అంటున్నారు. మరోపక్క ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏర్పాటు చేస్తున్న దుకాణాలతో అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయనే విషయం కూడా కొత్త వారికి తెలియకుండా పోయింది.

**ఆక్రమణలకు పాల్పడితే చర్యలు**

పట్టణంలోని ప్రధాన రహదారిపై ఆక్రమణలను గతంలో తొలగించాం. మళ్లీ రోడ్ల వెంట దుకాణాలు ఏర్పాటు చేయవద్దని చెప్పాం. మరోసారి పరిశీలించి ఆక్రమణలు జరిగితే తొలగిస్తాం. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగిస్తే ఎవ్వరిని ఉపేక్షించం.

– వెంకటేశ్వరరెడ్డి, డీఎస్పీ, కోదాడ

**వాహనదారులకు ఇబ్బందులు**

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గల టీటీడీ కల్యాణ మండపం ఎదుట, దాని పక్క సందులోని రోడ్డు స్థలాలలో ఆక్రమణదారులు శాశ్వతంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. కోదాడ మున్సిపాలిటీ ముందు, ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట, కోదాడ బాలుర పాఠశాల వద్ద, ఆర్టీఓ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఆక్రమణలు జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో డబ్బా కొట్లు ఏర్పాటు చేసుకున్న వారు ప్రస్తుతం షట్టర్లను ఏర్పాటు చేసుకుని దర్జాగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు పట్టణంలో జరగుతున్న రోడ్డు కబ్జాలపై చర్యలు తీసుకుని వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పెండింగ్ చలానాలు చెల్లించాలి



వాహనదారులకు సూచనలు ఇస్తున్న సీఐ రామలింగారెడ్డి

హుజూర్‌నగర్ : వాహనాలపై ఉన్న పెండింగ్ చలానాలను వెంటనే చెల్లించాలని సీఐ రామలింగారెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నెంబర్ ప్లేట్ లేని, పెండింగ్ చలానాలు ఉన్న, నెంబర్ ప్లేట్ తప్పుగా ఉన్న 33 బైక్‌లు, 4 ఆటోలను సీజ్ చేశారు. అనంతరం సీఐ మాట్లాడారు. చలానాలు కట్టాలని.. లేకుంటే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపవద్దని, మైనర్‌లకు వాహనాలు ఇస్తే కేసులు తప్పవన్నారు. పట్టణంలోకి భారీ వాహనాల అనుమతి లేదని, ఆటోలలో పరిమితికి మించి ఎక్కిస్తే కేసులు నమోదు చేసి, ఆటో సీజ్ చేస్తామని చెప్పారు. ఆటో, ట్రాక్టర్లు, ట్రాలీలలో లౌడ్ స్పీకర్లు పెట్టినా కేసుల తప్పవని హెచ్చరించారు. వాహన తనఖీలలో ఐదుగురు ఎస్‌ఐలు, ఏడుగురు ఏఎస్‌ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అల్పాహారం అందించడం అభినందనీయం



విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ భూక్యా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు లయన్స్‌క్లబ్ సభ్యులు అల్పాహారం అందించడం అభినందనీయమన్నారు. కాగా అల్పాహారం అందించడానికి క్లబ్ సభ్యుడు తాటికొండ జానకిరాం రెడ్డి రూ.20,000 అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బట్టు మధు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, జిలకర రామస్వామి, గంటా రంగారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వంగాల శ్రీరాంరెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్‌లో వైభవంగా బ్రహ్మోత్సవాలు



ఆలయ ప్రదక్షిణలో అర్చకులు, భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలో శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ఆలయంలో ప్రాతఃకాలంలో ప్రభోది నివేదన, ప్రత్యేక పూజలు, నిత్యారాధనలు చేశారు. ఆళ్వారాదులను పల్లకీలో అధిష్టింపజేసి అధ్యాపకులు ద్రావిడ వేదపారాయణాన్ని అనుసంధానం చేస్తూ ఆలయ ప్రదక్షిణ, తదితర క్రతువులను మేళతాళాలు, వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, అర్చకులు, స్థానాచార్యులు, భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## రాములు మృతి పార్టీకి తీరని లోటు

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మామిడి రాములు మృతి పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని ఆకుపాముల శివారులో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై రాములు మృతి చెందారు. గురువారం వారు రాములు మృతదేహంపై ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. అంతిమయాత్రలో పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మిట్టగణుపుల ముత్యాలు, వట్టిపు సైదులు, షేక్ సైదా, నందిగామ సైదులు, రావుల పెంట వెంకన్న, ఉప సర్పంచ్ బ్రహ్మం, రేఖ లింగయ్య, ములకలపల్లి సైదులు, ఇంటూరు సైదులు, నాయకులు పాల్గొన్నారు.

## శానిటరీ నాప్కిన్లు ఉచితంగా అందించాలి



ఆర్డీఓ వెంకారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు

హుజూర్‌నగర్ : రసాయనాలు లేని శానిటరీ నాప్కిన్‌లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి కోరారు. ఈమేరకు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీఓ వెంకారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు, యువతులు, మహిళలకు రసాయనాలు లేని సానిటరీ నాప్కిన్‌లను ఉచితంగా అందించాలని కోరారు. నెలసరి సమయంలో ఉద్యోగులకు రెండు రోజులు సెలవు ప్రకటించాలని, ఈ విషయమై పార్లమెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 8న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ డిమాండ్‌ని తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్, చైతన్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు చేయాలి

మఠంపల్లి : ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.లక్ష రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గురువారం సీపీఎం నాయకులు స్థానిక తహసీల్దార్ సాయాగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, బుదిల సైదులు, కంటు కోటయ్య, రాము, సక్రు, హోమ్లా, శ్రీను, సైదా, తదితరులు పాల్గొన్నారు.

## 'కంటి వెలుగు' శిబిరం ప్రారంభం



మునగాల : కొక్కిరేణిలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ బిందు

మునగాల : కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఎలక బిందు కోరారు. గురువారం మండలంలోని కొక్కిరేణిలో మునగాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, సర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ, వైద్యాధికారి డా.రవీందర్, వైద్యసిబ్బంది శారద, సురేష్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

**ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా**

మునగాల : మండలంలోని కృష్ణానగర్ గ్రామ పరిధిలో గల గుట్టలలో కొలువై ఉన్న 600 ఏళ్ల చరిత్ర గల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఎంపీపీ ఎలక బిందు తెలిపారు. గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. సర్పంచ్ వి.లింగారెడ్డి, కార్యదర్శి అనిత, అర్చకుడు వారణాసి బుచ్చిరామయ్య శాస్త్రి, ఫీల్డ్ అసిస్టెంట్, పాలకవర్గం పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానానికి బడ్జెట్ తార్కాణం

హుజూర్‌నగర్ : కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి బడ్జెట్ తార్కాణంగా నిలుస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు ఎక్కువగా లబ్ధి చేకూర్చే ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి ప్రభుత్వ ప్రాధాన్యత ఏంటో చెప్పకనే చెప్పారని విమర్శించారు. బీజేపీ పాలనలో వ్యవసాయ రంగం, రైతాంగం నిరాధారణకు గురవుతుందని ఆరోపించారు. కనీస మద్దతు ధర అటకెక్కించినట్లు కనబడుతుందన్నారు. కార్పొరేట్లకు మద్దతు ఇచ్చేలా ఇన్‌కం ట్యాక్స్ కట్టేవారికి సబ్సిడీలు పెంచారని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు జక్కుల రమేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రూ.29 వేల కోట్లు తగ్గించడం దారుణం

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించడం ఆ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రేనని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్ ఆరోపించారు. గురువారం మండలంలోని గోపాలపురంలో నిర్వహించిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న చట్టాన్ని నీరుగారిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. గత సంవత్సరం కన్నా ఈ ఏడాది రూ.29 వేల కోట్లు తగ్గించడం దారుణమన్నారు. సమావేశంలో గ్రామ శాఖ కార్యదర్శి సిద్దెల వెంకటయ్య, నాయకులు చీకూరి తిరుపతయ్య, చందాల భిక్షం, వీరమల్లు, చిన్నసాయిలు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓకు సత్కారం

నడిగూడెం : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ అధికారి పురస్కారం అందుకున్న ఎంపీడీఓ యం.యర్రయ్యను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, కార్యాలయ సూపరింటిండెంట్ ఇమామ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం

మునగాల : మండలంలోని ఆకుపాముల గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎన్నికై నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా గురువారం పాలకవర్గం, గ్రామస్తులు సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లుతో కేక్ కట్ చేయించి ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, సీఈఓ పోలంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొరట్ల సైదులు, వార్డు సభ్యులు పోలంపల్లి సుధాకర్, రుక్కయ్య, వీరయ్య, బాబు, రమేష్‌రెడ్డి, కార్యదర్శి నాగరాజు, గ్రామపెద్దలు నారాయణ, నాగేశ్వరరావు, లక్ష్మయ్య, రమేష్ పాల్గొన్నారు.

## 'ఉపాధి హామీ'ని ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర

గరిడేపల్లి : ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతోందని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ ఆరోపించారు. గురువారం ఉపాధి హామీ పనులు కొనసాగించాలంటూ సెంట్రల్ కమిటీ ఏడీకి సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి కేంద్రం క్రమేపీ నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. సీపీఎం నాయకులు మహబుబ్ అలీ, భిక్షం, వెంకటేశ్వర్లు, మట్టయ్య, పెంటయ్య, హన్మంతరావు, సైదమ్మ, రోశమ్మ, నాగమణి, పులమ్మ, వెంకటమ్మ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణోత్సవాలకు ముస్తాబు



వేణుగోపాలస్వామి ఆలయం

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లిలో గల శ్రీదేవీభూదేవి సమేత శ్రీవేణుగోపాలస్వామి కల్యాణోత్సవాలను ఈనెల 3 నుంచి 6వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు గురువారం ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు స్థానికంగా తెలిపారు. 3న అంకురార్పణ, ధ్వజారోహణం, 4న అష్టోత్తర కలశాభిషేకం, సుదర్శన హోమం, పరిహరణ, 5న నూతన వధూవరుల అలంకరణ, హోమం మహాపూర్ణాహుతి, రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 6న శ్రీస్వామి అమ్మవార్ల ఊరేగింపు, పవళింపుసేవ, తీర్థప్రసాదాల వినియోగం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



ఎద్దుల పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

కోదాడఅర్బన్ : సంస్కృతి, సంప్రదాయాలను కాపాడి, భవిష్యత్ తరాలకు అందించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. కోదాడలోని బోడి గుట్టపై నిర్మించిన లింగమంతులస్వామి ఆలయ ప్రతిష్ఠాపన వేడుకల్లో భాగంగా రెండో రోజు గురువారం నిర్వహించిన రెండు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పందేలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎద్దుల పందేలు రైతన్నల కష్టాలను మరిచే విధంగా చేస్తాయని అన్నారు. కాగా పందేలకు ఒంగోలు, గుంటూరు, కృష్ణ, సూర్యాపేట జిల్లాల నుంచి వచ్చిన వివిధ జాతుల ఎద్దులకు బండలాగుట పోటీలు నిర్వహించారు. పోటీలలో తొలి రోజు 8 జతలు పాల్గొన్నాయి. వాటిలో ఏ కేటగిరిలో వేటపాలెంకు చెందిన శ్రీరాములమ్మ తల్లి శిరీష చౌదరికి చెందిన గిత్తలు మొదటి బహుమతి రూ.50వేలు గెలుపొందాయి. కేటగిరి 2లో పల్నాడు ఇనిమెట్లకు చెందిన కేవీ బ్రదర్స్ గిత్తలు ద్వితీయ స్థానం రూ.40వేలు, హుజూర్‌నగర్‌కు చెందిన సుంచి సురేందర్‌రెడ్డి ఏసీపీ గిత్తలు తృతీయ స్థానం రూ. 30వేలు, ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గానుగపంట రాజశేఖర్‌రెడ్డి గిత్తలు నాలుగో స్థానంలో నిలిచి రూ. 25వేలు, పల్నాడు అమరావతికి చెందిన సాహిల్, శ్రీభవన్‌కు చెందిన గిత్తలు ఐదో స్థానంలో నిలిచి రూ. 20వేలు, రెంటాలకు చెందిన పీఎస్ఆర్ బుల్స్, జశ్వంత్‌యాదవ్‌కు చెందిన గిత్తలు ఆరో స్థానంలో నిలిచి రూ. 15వేలు, పల్నాడు రెంటాలకు చెందిన సూర్యాయాదవ్ గిత్తలు 7వ స్థానంలో నిలిచి రూ. 10వేలు, సత్తెనపల్లి అబ్బూరుకు చెందిన రాయవాటి శ్రీనివాసరావు గిత్తలు 8వ స్థానంలో నిలిచి రూ.8వేల నగదు గెలిచాయి. బహుమతులను ఎద్దుల యజమానులు అందుకున్నారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం విజేతలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## 11న జాతీయ మెగా లోక్ అదాలత్



మాట్లాడుతున్న జడ్జీలు శ్యాంకుమార్, సాకేత్ మిత్ర

హుజూర్‌నగర్ : లోక్ అదాలత్ విజయవంతానికి న్యాయవాదుల సహకారం అవసరమని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సాకేత్‌మిత్ర అన్నారు. గురువారం స్థానిక కోర్టు హాల్‌లో మెగా లోక్ అదాలత్ నిర్వహణపై న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 11న స్థానిక కోర్టులో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాజీ పడదగిన అన్ని క్రిమినల్, ప్రామిసరీ నోటు కేసులు, చెక్ బౌన్స్, కుటుంబ వివాదాల కేసులతో పాటు ఇతర కేసుల గురించి న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కల్పించాలని కోరారు. న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, రవికుమార్, చల్లా కృష్ణయ్య, యాదగిరి, ప్రవీణ్, శ్రీను నాయక్, జక్కుల వీరయ్య, కమతం నాగార్జున, నారాయణరెడ్డి, జె.సత్యనారాయణ, వెంకటేష్‌నాయక్, కోర్టు సిబ్బంది శ్యాంకుమార్, సుశీల పాల్గొన్నారు.

## మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

- 17 మంది సర్పంచ్‌లకు ఇద్దరే హాజరు



మాట్లాడుతున్న ఎంపీపీ బండ్ల ప్రశాంతి

చిలుకూరు : చిలుకూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మొక్కుబడిగా సాగింది. ఈ సమావేశంలో 17 గ్రామాల సర్పంచ్‌లకు గాను కేవలం ఇద్దరు మాత్రమే పాల్గొనగా, కార్యదర్శులు ఒక్కరు కూడా హాజరుకాలేదు. అలాగే 8 మంది అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య, వైస్ ఎంపీపీ జనపనని జానకీకృష్ణారావుతో పాటు బేతవోలు ఎంపీటీసీలు వట్టికూటి ధనమూర్తి, నెమ్మాది సైదాబాబు, జెర్రిపోతులగూడెం ఎంపీటీసీ మద్ది పద్మా వెంకట్‌రెడ్డి రావడంతో కోరం పూర్తయిందని సమావేశాన్ని ప్రారంభించారు. ఇక సమావేశంలో ఎలాంటి సమస్యలపై చర్చ జరగలేదు. మూడు నెలలకొకసారి జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులే హాజరు కాకపోతే ఎలా అని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా అన్నారు. అనంతరం ఎంపీపీ బండ్ల ప్రశాంతికోటయ్య మాట్లాడుతూ.. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, ఎంపీడీఓ ఈదయ్య, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



మునగాల : విరాళం అందజేస్తున్న సర్వేజన ఫౌండేషన్ చైర్మన్ బండారు కవిత

మునగాల : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని హైదరాబాద్‌కు చెందిన సర్వేజన ఫౌండేషన్ చైర్మన్ బండారు కవితాఅమరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయ 63వ వార్షికోత్సవం సందర్భంగా 72 గంటల అఖండ హరే రామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సర్వేజన ఫౌండేషన్ తరపున ఆలయానికి రూ.2,05,000ల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నల్లపాటి శ్రీనివాస్, గంధం అంజయ్య, ఎల్వీ.ప్రసాద్, పీవీడీ.ప్రసాద్, పి.చలపతి, కాసర్ల సీతయ్య, వేట సైదారావు, మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావు, వాగ్దేవి సంస్థల చైర్మన్ బాణాల వసంత, ఎర్ర నారాయణరెడ్డి, త్రివేణి కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు, భక్తులు పాల్గొన్నారు.

**పేద విద్యార్థులకు సహకారం అందిస్తాం**

కోదాడఅర్బన్ : ప్రతిభ కలిగిన పేద విద్యార్థుల ఉన్నత చదువుకు సర్వేజన ఫౌండేషన్ తరపున సహకారం అందిస్తామని ఆ ఫౌండేషన్ చైర్మన్ బండారు కవితారెడ్డి పేర్కొన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డితో కలిసి డిజిటల్ పాఠ్య పుస్తకాలను ఆమె ఉచితంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు లింగయ్య, ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్‌రావు, ఎంఎల్ఎన్‌రెడ్డి, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం**

నడిగూడెం : మండల పరిధిలోని బృందావనపురంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు గురువారం కోదాడకు చెందిన సర్వేజన ఫౌండేషన్ చైర్మన్ బండారు కవితా అమరేందర్‌రెడ్డి రూ.60 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో రేస్ ఐఐటీ అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మండవ అంతయ్య, ఎర్ర వెంకటనారాయణరెడ్డి, నాయకులు కంభంపాటి నాగేశ్వరరావు, శ్రీనివాస్, వెంకన్న, మాధవరావు, మధుసూదన్, వీరబాబు పాల్గొన్నారు.

## శశిధర్‌రెడ్డి పరామర్శ



కోదాడరూరల్ : రాజుకు చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు శశిధర్‌రెడ్డి

కోదాడరూరల్ : మండలంలోని ఎర్రవరం ఎంపీటీసీ గుగులోతు రాజు అనారోగ్యానికి గురికావడంతో ఇటీవల అతని కాలు తీసేశారు. దీంతో అతను మంచానికే పరిమితమయ్యారు. గురువారం బీక్యాతండాలో రాజును బీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పరామర్శించి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ బాణోతు అంబేడ్కర్, బాషబోయిన భాస్కర్, బొలిశెట్టి నాగేంద్రబాబు, ధనమూర్తి, గుగులోతు నాగరాజు, కృష్ణ, సక్రియ, సుల్తానీ ముత్తయ్య, రావుల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మీరా ఉన్నారు.

**నారాయణరెడ్డికి నివాళి**

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు ఎలక నారాయణరెడ్డి (85) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి.. నారాయణరెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పలువురు రిటైర్డు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నారాయణరెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీష, ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు కందూరు రమణారెడ్డి, అనంతుల మహేష్‌గౌడ్, దున్నా ప్రవీణ్, వెంకన్న, నాగన్న, రామిరెడ్డి, విజయరామారావు, రిటైర్డు హెచ్ఎం ఖలీల్, తదితరులు ఉన్నారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణ పరిధిలోని లక్ష్మీపురం ఒకటవ వార్డులో గురువారం గౌడ సంఘం ఎన్నికలు నిర్వహించారు. లక్ష్మీపురం అధ్యక్షుడిగా మేకపోతుల సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షుడిగా గొని తిరపయ్య గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారిని గీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలవాల వెంకటేశ్వర్లు గౌడ్, అలవాల అక్కయ్యగౌడ్, పరుశరాములు, సత్యనారాయణ, శ్రీనివాస్, వెంకటనారాయణ, పెద్ద వెంకన్న, సురేష్, బాలకృష్ణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

గరిడేపల్లి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి త్రిపురం సుధాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బెజ్జం రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. 50 ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులందరికీ నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, కార్మికులకు మోటారు సైకిళ్లు పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి నందిపాటి వినోద్, యడవల్లి వెంకటేశ్వర్లు, ఆనందరావు, పెద్ద మస్తాన్, మాచర్ల కనకయ్య, వీరయ్య, నాగయ్య ఉన్నారు.